# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT
9948686969
9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శనివారం 10 మే 2025

DIGITAL EDITION


## నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు ఇద్దాం


ప్రజా గొంతుక డెస్క్ భారత్- పాకిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు.పాక్ దుస్సాహసాలపై వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యానికి అండగా నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ప్రతిపాదించారు. ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇవ్వాలని సీఎం కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చర్చించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విరాళాన్ని ప్రకటించనున్నారు. మరోవైపు, ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సైతం ముందుకు రావాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## సైనికుడు మురళి నాయక్ మృతి విషాదకరం

ప్రజా గొంతుక డెస్క్ జమ్మూకాశ్మీర్‌పై పాకిస్థాన్ సైన్యం జరిపిన బాంబు దాడిలో ఆయన అమరుడయ్యారు. దీంతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పందించారు. సైనికుడు మురళి నాయక్ ప్రాణాలు కోల్పోవడం విషాదకరమన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్‌కు తాను నివాళులర్పిస్తున్నానని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.





## ఏటీఎంలు మూతపడడం లేదు..

ప్రజా గొంతుక డెస్క్ భారత్,పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో, దేశంలో ఏటీఎంలు మూతపడతాయంటూ సామాజిక మాధ్యమాల్లో కొన్ని వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే ఈ వార్తలను దేశంలోని అగ్రశ్రేణి బ్యాంకులు ఖండించాయి.తమ ఏటీఎంలతో పాటు అన్ని డిజిటల్ సేవలు పూర్తిస్థాయిలో, సజావుగా పనిచేస్తున్నాయని తెలిపాయి. ఎస్‌బీఐ తమ అధికారిక 'ఎక్స్' ఖాతా ద్వారా వివరణ కూడా ఇచ్చింది. "మా అన్ని ఏటీఎంలు, క్యాష్ డిపాజిట్ మెషీన్లు మరియు డిజిటల్ సేవలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయని, ప్రజల వినియోగానికి అందుబాటులో ఉన్నాయని" తెలిపింది.. ధృవీకరించని సమాచారంపై ఆధారపడవద్దని వినియోగదారులకు విజ్ఞప్తి చేసింది. పలు బ్యాంకులు కూడా తమ సేవలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, డిజిటల్ సేవలు సజావుగా పనిచేస్తున్నాయని తెలిపింది. బ్యాంకులు, ఆర్థిక సంస్థల సైబర్ భద్రత సన్నద్ధతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమీక్ష నిర్వహించారు.

## రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ



ప్రజా గొంతుక డెస్క్ సరిహద్దుల్లో పాక్‌తో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది.సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులకు దిగుతున్న పాక్ బలగాలను తిప్పిగొట్టేందుకు అవసరమైతే సరిహద్దు టెరిటోరియల్ ఆర్మీ ని రంగంలోకి దించాలని నిర్ణయించింది. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు ఇతర ప్రయోజనాలు (క్యాంటీన్, మెడికల్, ఎల్‌టీ అలవెన్సులు) అందిస్తారు.



## 11న తెలంగాణ ఈఏపీసెట్ పలితాలు!

ప్రజా గొంతుక డెస్క్ ఈఏపీసెట్ పలితాలు ఆదివారం (మే 11) విడుదల కానున్నాయి. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఫలితాలను రిలీజ్ చేస్తారు.జేఎన్టీయూ, ఉన్నత విద్యాశాఖ అధికారులు ఈఏపీసెట్ ఫలితాల విడుదల కార్యక్రమంలో పాల్గొననున్నారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల అధికారులు వెల్లడిస్తారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో అడ్మిషన్లకు ఈఏపీసెట్ ఎంట్రన్స్ ర్యాంకుల ఆధారంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.

## ఐపీఎల్ 2025 నిరవధిక వాయిదా

ప్రజా గొంతుక స్పోర్ట్స్ ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ ఐపీఎల్ 2025 సీజన్‌పై పడింది. భారత్, పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా ఐపీఎల్ 2025 సీజన్‌ను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రకటించింది.ఆటగాళ్లు, ప్రేక్షకుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. 'ఓవైపు దేశం యుద్ధం చేస్తుంటే.. మరోవైపు క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం సరైంది కాదనిపించింది'అని ఓ బీసీసీఐ అధికారి మీడియాకు తెలిపారు. భవిష్యత్తులో టోర్నీ నిర్వహణ గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. త్వరలోనే పూర్తి వివరాలను బీసీసీఐ వెల్లడించే అవకాశం ఉంది.

## పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ నిల్వలు పుష్కలం



ప్రజా గొంతుక డెస్క్ చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) స్పష్టత ఇచ్చింది. దేశంలో పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది.

## ఆకట్టుకున్న కళాసాధన నృత్య కళానికేతన్

# చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





ఖమ్మం జిల్లా మధిర పట్టణం లో పవర్ యూత్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రారంభించబడిన కళాసాధన నృత్య కళానికేతన్ నందు గత 90 రోజులుగా కూచిపూడి నృత్యంలో శిక్షణ తీసుకున్న విద్యార్థులు మొట్ట మొదటిసారిగా మధిర పట్టణంలోని శ్రీ లక్ష్మీ పద్మావతి వెంకటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో జరుగుతున్న 16 వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి కళ్యాణ వేదికపై అరంగేట్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన చూపరులను ప్రత్యేకంగా ఆకట్టుకోగా వారికి ఆలయ కమిటీ అధ్యక్షులు గుర్రాల రామారావు ప్రమీల దంపతులు జిల్లా రంగస్థలం కళాకారుల సమైక్య అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్ మల్లాది వాసు సవిత దంపతుల చేతులు మీదుగా మధిర పట్టణానికి చెందిన శ్రీ గోపి కృష్ణ మొబైల్స్ జీ కే మొబైల్స్ అధినేత వంశీకృష్ణ ఆధ్వర్యంలో అందజేసిన బహుమతులను అందజేసి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాసాధన నృత్య కళానికేతన్ ఆర్గనైజర్ కొరియోగ్రాఫర్ కళ్యాణపు నాగరాజు మహేశ్వరి స్థానిక ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని బెల్ట్‌షాపుల దందా

అక్రమ మద్యం విక్రయాలు – ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్టుందా?
ప్రజా గొంతుక న్యూస్ మే 9 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని




కొత్తగూడెం నియోజకవర్గంలో అక్రమ మద్యం ఏరులై పారుతోంది. నిబంధనలు తుంగలో తొక్కి అనుమతులు లేకుండా బెల్ట్ షాపులు యథేచ్ఛగా వ్యాపారం సాగిస్తున్నాయి. దీంతో సామాన్య ప్రజల జేబులకు చిల్లు పడుతుంటే, ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది. కొత్తగూడెం ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ మద్యం విక్రయాలపై ఎన్ని ఫిర్యాదులు వెళ్లినా, ఎన్నిసార్లు ప్రశ్నించినా “చర్యలు తీసుకుంటాం” అనే మొక్కుబడి సమాధానాలు తప్ప క్షేత్రస్థాయిలో ఎలాంటి కదలిక కనిపించడం లేదు. అధికారుల మౌనం వెనుక బలమైన కారణాలేమైనా ఉన్నాయా? లేక అక్రమార్కులతో కుమ్మక్కయ్యారా? అనే అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి. పేద ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్న ఈ అక్రమ వ్యాపారాన్ని ఎన్నాళ్లు చూస్తూ ఊరుకుంటారు? జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఈ అక్రమ మద్యం దందాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు. లేదంటే, ఈ నియోజకవర్గంలో మద్యం ఏరులై పారడం ఖాయం. అని ప్రజలు బహిరంగగానే చర్చించుకుంటున్నారు.

## ఆపరేషన్ సింధూర్

# విజయవంతం కావాలని పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /మల్దకల్



మల్దకల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో కమీషనర్ గారి ఆదేశముల ప్రకారం ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలుచుని దేశానికి అండగా ఉండాలని పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు, కార్యనిర్వహణ అధికారి ఎం సత్య చంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,మద్దెల బండ కొత్తింటి నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ ఈరన్న,ఉప్పరి రాముడు, నారాయణ,కొంకతి నరేందర్, నాయకి మధు,అశోక్,శ్రీను తదితరులు పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తుర్కపల్లి గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు

ఎన్.ఎస్.యు.ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, తుర్కపల్లి మాజీ వార్డ్ మెంబర్ పెర్మల పవన్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అమ్రాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎన్.ఎస్.యు.ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, తుర్కపల్లి మాజీ వార్డ్ మెంబర్ పెర్మల పవన్ తీవ్రంగా ఖండించారు. తుర్కపల్లి గ్రామ ప్రజలను మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ రాజకీయ స్వార్థం కోసం తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. “ఇందిరమ్మ ఇండ్లను బిఆర్ఎస్ వాళ్లు తమ క్రెడిట్‌గా చెప్పుకుంటున్నారు. కానీ నిజంగా ఆ పథకం ప్రారంభమైంది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాయకత్వంలో,”అని ఎన్.ఎస్.యు.ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, తుర్కపల్లి మాజీ వార్డ్ మెంబర్ పెర్మల పవన్ స్పష్టం చేశారు. అర్హులైన పేదలకే ఇళ్లను అప్పట్లో మంజూరు చేయడమైందని, కొన్ని కుటుంబాలు అప్పట్లో నిర్మాణం చేపట్టకపోయినా, ప్రస్తుతం ప్రభుత్వం వారికి మళ్లీ ఇళ్లు మంజూరు చేస్తోందని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి అధికారులు ఎల్1,ఎల్2,ఎల్3 స్థాయిల్లో అర్హులను గుర్తించి పునరాయీ పరిశీలన చేస్తున్నారు. గత 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ పాలనలో తుర్కపల్లి అభివృద్ధి చెందలేదని, పథకాలు కొన్ని వ్యక్తులకే పరిమితమయ్యాయని ఆయన అన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే వంశీ కృష్ణ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినట్టు తెలిపారు. “రాజకీయ ఉనికి కోసమే మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ తన అనుచరులను రెచ్చగొడుతున్నారు. ప్రజలు బిఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలను గమనించి అప్రమత్తంగా ఉండాలి” అని ఎన్.ఎస్.యు.ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, తుర్కపల్లి మాజీ వార్డ్ మెంబర్ పెర్మల పవన్ తుర్కపల్లి గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఇందిరమ్మ ఇండ్లపై బిఆర్ఎస్ బిజెపి మాట్లాడడం సిగ్గుచేటు

మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



నగరంలోని 14 డివిజన్ ఎన్టీఆర్ నగర్ గ్రామానికి చెందిన మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం ఈ సందర్భంగా అడుప మహేష్ మాట్లాడుతూ.....బిఆర్ఎస్ బిజెపి పార్టీ వాళ్లు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారని అనడం సిగ్గుచేటని తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16 నెలలు గడుస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథంలో దూసుకెళుతున్న దాన్ని జీర్ణించుకోలేక ఆరోపణలు చేయడం సరి కాదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,వర్దన్నపేట శాసనసభ్యులు కె ర్ నాగరాజు నిరుపేదలను గుర్తించి పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఇల్లు లేని వారిని గుర్తించి ఇవ్వాలన్నారు. ఆరు గ్యారంటీలో భాగంగా ఉచిత బస్సు,విద్యుత్,నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు. 500 కు గ్యాస్ సిలిండర్ రైతులకు రుణమాఫీ ఏ రాష్ట్రంలో లేని విధంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇవ్వకున్న నిరుపేదలు దొడ్డు బియ్యం తినవద్దని ఆలోచించి సన్నబియ్యం కార్యక్రమం చేపట్టడం ప్రజలు సంతోషపరంగా ఉన్నారని నిరుద్యోగ యువతకు ఆదర్శంగా నిలబడాలని రాజీవ్ యువ వికాస స్కీం పెట్టడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని మీ మాటలు ప్రజలు నమ్మబోరని అతి త్వరలో జెడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ మరోసారి బ్రహ్మరథం చేపడుతుందని మహేష్ అన్నారు.

## ఆపరేషన్ సింధుర్ విజయవంతం సందర్భంగా

# మోదీ కి పాలాభిషేకం.

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



చింతకాని మండలం నాగులవంచ మెయిన్ సెంటర్లో మండల బీజేపీ అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో ఇటీవల పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతదేశంలోని పహాలాగర్ టూరిస్ట్ ప్రదేశంలో అక్రమంగా చొరబడి అమాయకులైన గౌరవ టూరిస్ట్ ప్రజలను చాలా గోరాతి ఘోరంగా తుపాకులతో కాల్చి చంపడం జరిగింది. దానికి ప్రతీకారంగా మన భారత సైన్యం నరేంద్ర మోడీ ఆదేశాలు మేరకు ఆపరేషన్ సింధూరు పేరిట పాకిస్తాన్ ఉగ్రవాదులపై దాడి చేసి విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా అలాగే భారత సైన్యానికి అన్ని విధాల విజయం కలగాలని భారత దేశ ప్రజలందరూ సమీక్షంగా ఉండాలని ప్రధాని మోడీ కి భారతమాత ఫోటోకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి చింతకాని మండల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు లేకున్నా మహిళలు బస్సులో ప్రయాణించవచ్చు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం.. ఆధార్ లేకున్నా ఇవి ఉంటే చాలంటున్న ఎండీ సజ్జనార్‌తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం (మహాలక్ష్మి పథకం) కల్పించింది. ఈ పథకం తెలంగాణ మహిళలకు అందరికీ వర్తింపజేశారు. తెలంగాణరోడ్డు రవాణా సంస్థ ఆద్వర్యంలో నడిచే అన్ని పల్లే వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఆధార్ కార్డుతో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఈ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు లబ్ధి పొందుతున్నారు. కాగా ఈ ఉచిత బస్సు పథకం పై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచితంగా బస్సులో ప్రయాణించే మహిళలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఆధార్, ఓటర్ గుర్తింపు, డ్రైవింగ్ లైసెన్స్‌లను చూపించి ఉచిత టికెట్ పొందవచ్చని స్పష్టం చేశారు. కాగా ఓ నెటిజన్ ఆధార్ కార్డు మాత్రమే వ్యక్తి గుర్తింపు ఐడీ కాదని సోషల్ మీడియాలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ను ట్యాగ్ చేసి ప్రశ్నించగా అతనికి సమాదానంగా ఈ విషయం చెప్పారు. ఆధార్ కార్డు లేని వారు తెలంగాణ రాష్ట్రానికి చెందిన మహిళలు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్‌లను చూపించి ఉచిత టికెట్ తీసుకుని ప్రయాణించవచ్చని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పష్టం చేశారు.

# వంగవీడు గ్రామంలో బడిబాట కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు







మధిర మండలం వంగవీడు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థుల సంఖ్యను (ఎన్ రోల్మెంట్) పెంచడం కొరకు ప్రధానోపాధ్యాయుడు మర్రి కృష్ణయ్య ఆధ్వర్యంలో గ్రామ యువత పెద్దల సహకారంతో బడిబాట కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మర్రి కృష్ణయ్య మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నకు ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు వంగవీడు ఎం పీ యు పి ఎస్ పాఠశాల నందు చేరుటకు ఆసక్తి కనబరచడం సంతోషంగా ఉన్నదని అన్నారు. ఆ విద్యార్థులకు ఉచిత విద్య ఉచిత యూనిఫామ్ ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్స్ రాగిజావ రుచికరమైన మధ్యాహ్న భోజనం క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఒత్తిడి లేని సహజ సిద్ధమైన విద్యాబోధనలతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి మేము కృషి చేస్తామని తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం అందించే పథకాలే కాకుండా ప్రభుత్వం అందించే విద్యను కూడా వారి పిల్లలకు అందించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మర్రి కృష్ణయ్య అమ్మ ఆదర్శ పాఠశాల (ఏ ఏ పి ) చైర్మన్ దర్శి శాంతకుమారి ఉపాధ్యాయులు జనార్దన్ రావు రుద్ర పోగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడమండలంకుదబాక్షిపల్లి

## గ్రామంలోసీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



ఖుదాబాక్ష్ పల్లి గ్రామానికి చెందిన సిరుసాల సైదమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్న శిరసాల సైదమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు కాంగ్రెస్ మండల నాయకులు పందుల పాండు గౌడ్ అందజేయడం జరిగింది. పాశం సురేందర్ రెడ్డి గారి సహాయంతో మన మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ అప్లై చేయగా రూ.16000-/విలువ గల చెక్కును సిరుసాల సైదమ్మ గారికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఊరిపక్క జంగయ్య, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు పోతురాజు ఆంజనేయులు, మునుగోడు నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ జావిద్, బీసీ సెల్ మండల నాయకులు బురుకల రాములు ఇట్టి చెక్కును అందజేయడం జరిగింది.

# ఉచిత కంటి పరీక్షా శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయం లో (భద్రాచలంలోని పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా) వరంగల్ శరత్ మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తారు ఈ కంటి పరీక్షలలో కేటరాక్టు కలిగినటువంటి వారిని వరంగల్ ఆసుపత్రి కి వారి సొంత వాహనములలో వరంగల్ ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారు.అంతేకాక వారికి ఉచిత మందులు,ఉచిత భోజన వసతి సౌకర్యము కల్పిస్తారు.కావున ఈ శిబిరమునకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్త్ కార్డు తీసుకుని రావాల్సిందిగా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో ఎస్ రాజబాబు. చంద్ర సుబ్బయ్య చౌదరి మాదిరెడ్డి రామ్మోహనరావు. టి శివ ప్రసాద్. మురళీకృష్ణ. కిషన్ రావు.ఏఎస్ఐ.నరసింహారావు.ఐ.వి.సత్యనారాయణ వీరభద్రరావు. అక్కయ్య. పంపన సత్యనారాయణ. చుక్కా రాంబాబు.రాంబాబు. తదితరులు విషయం పాల్గొన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు,హెల్త్ కార్డు కలిగిన పోలీసులు.జర్నలిస్టులు హెల్త్ కార్డు పై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులు కూడా (హెల్త్ కార్డు కలిగిన) అర్హులే ఉచిత పరీక్షలకు మాత్రమే తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు అర్హులు.

# కొండా ప్రమోద్ చేరిక బహుజన చైతన్యానికి నిదర్శనం.కొండా చరణ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సంక్షేమ పథకాల పంపిణీ విషయంలో రాజకీయ జోక్యం ఉండొద్దు రాజీవ్ యువ వికాస్ పథకానికి సిబిల్ స్కోర్ నిబంధనను తొలగించాలిఅర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇల్లు రాజీవ్ యువ వికాస్ లోన్లు ఇవ్వాలి... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో బీఎస్పీ నాయకత్వం ఆధ్వర్యంలో పలు గ్రామాలను పర్యటించడం జరిగింది వాళ్ళ సమస్యలను గుర్తించడం జరిగింది ఈ పర్యటనలో భాగంగా రేగుబల్లి గ్రామంలో కొండా ప్రమోద్ అనే యువకుడిని పార్టీలో జాయిన్ చేసుకోవడం జరిగింది ముందుగా పార్టీ దుమ్ముగూడెం మండల స్పెషల్ ఇన్చార్జి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్ ప్రమోద్ కి బహుజన్ సమాజ్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది కొండా ప్రమోద్ బీఎస్పీ లోకి రావడం సంతోషకరమని ఈ చేరిక బహుజన చైతన్యానికి నిదర్శనమని అన్నారు.భవిష్యత్తులో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ప్రజలను ఐక్యం చేయడంలో కొండా ప్రమోదు ప్రముఖ పాత్ర వహిస్తాడని పార్టీకి నమ్మకం ఉందని తెలిపారు.పార్టీని పార్టీ నాయకత్వాన్ని నమ్మి ప్రమోదు బిఎస్పీలోకి వచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ప్రమోద్ కుటుంబానికి పార్టీ నిరంతరం అండగా ఉంటుందని అన్నారు దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన సందర్భంగా ఎన్నో సమస్యలు పార్టీ దృష్టికి వచ్చాయని భవిష్యత్తులో దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై బహుజన సమాజ్ పార్టీ నాయకత్వం ఉద్యమిస్తుందని అన్నారు అణచివేతకు గురైన జాతులైన ఎస్సీ ఎస్టీ బీసీలను అధికారంలోకి తీసుకురావడానికి బీఎస్పీ కృషి చేస్తుందని కాబట్టి ప్రజలు బిఎస్పీని ఆదరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు జక్కా వెంకట్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొండా ప్రవీణ్ తదితరులు లు పాల్గొన్నారు.

# సిఐ కుంభం నరసింహా గౌడ్ కలిసిన ఉప్పుల దయాకర్

మేడిపల్లి మండలం 9 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి



నా ఆత్మీయ మిత్రుడు శ్రీ గౌరవ సిఐ కుంభం నరసింహ గౌడ్ గతంలో అబిడ్స్ డి ఐ గా పనిచేసి నేడు సుల్తాన్ బజార్ ఎస్ హెచ్ ఓ గా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించుతున్న సందర్భంగా జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల దయాకర్ నరసింహ గౌడ్ ను శాలువాతో సత్కరించి స్నేహపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ మిత్రుడు రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకుంటున్నానని అన్నారు

# వీరమరణం పొందిన సిఆర్పిఎఫ్ ఏఆర్ జవాన్ తిక్క సందీప్

నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు, వజ్రేస్ యాదవ్ తదితరులు
మేడ్చల్ నియోజకవర్గం 9 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి



మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ఘట్కేసర్ చెందిన ముద్దు బిడ్డ %జవ్రాఖీ ॉూ=% జవాన్ తిక్క సందీప్ %ూ /ా% తిక్క అశోక్ ఛత్తీస్ ఘడ్ లో నక్సలైట్లు పేల్చిన ల్యాండ్ మైన్ కాల్పుల్లో వీర మరణం పొందినారు.ఈ రోజు రాష్ట్ర ఐటి,పరిశ్రమ, వాణిజ్యం,శాసనసభ వ్యవహారాల మంత్రి,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ,టిపిసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ , మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారితో కలిసి %జవ్రాఖీ ॉూ=% జవాన్ తిక్క సందీప్ గారి భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# వైద్య విప్లవం ప్రైవేట్ వైద్యరంగ ప్రక్షాళన (సూర్యాపేట నాంది)

సూర్యాపేటలో ఐఎంఏ ఆధ్వర్యంలో చట్ట, నైతిక విలువలపై వైద్యుల చైతన్య సభ
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-




సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రైవేట్ వైద్యరంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాలనే లక్ష్యంతో 'వైద్య విప్లవం %-% ప్రైవేట్ వైద్యరంగ ప్రక్షాళన (సూర్యాపేట నాంది)' అనే కార్యక్రమం ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సుమారు 150 మందికి పైగా క్వాలిఫైడ్ వైద్యులు హాజరై, విశేష ఉత్సాహాన్ని చూపారు. వైద్యులు నైతికతతో కూడిన వైద్య సేవలు అందించాల్సిన అవసరాన్ని, ప్రాక్టీస్‌కు సంబంధించిన చట్టాలు, నియమాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం ముఖ్యాంశంగా తీసుకుంది. కార్యక్రమంలో వైద్యులు చట్టబద్ధంగా పనిచేయాలని, నిబంధనలు ఉల్లంఘించే చర్యలకు తాము వ్యతిరేకమని ఐఎంఏ స్పష్టం చేసింది. అర్హతలేని వ్యక్తులచే హాస్పిటల్స్ లో చికిత్స జరగడం వంటి అంశాలపై విజిలెన్స్ పెంచే దిశగా చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ వి. నరేష్ కుమార్, డాక్టర్ ఎం. రాజీవ్ పాల్గొని వైద్య చట్టాలపై స్పష్టతనిచ్చే ప్రసంగాలు చేశారు. సూర్యాపేట ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఆనంద్, సెక్రటరీ డాక్టర్ యల్. రమేష్, ఇతర సీనియర్ డాక్టర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.వైద్యులు కేవలం వ్యాపార దృష్టితో నడిచే హాస్పిటల్స్ లో పని చేయకూడదని, నైతిక ప్రమాణాలు, చట్టబద్ధతపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. యువ వైద్యులకు సీనియర్ వైద్యుల మార్గదర్శనం ఈ కార్యక్రమాన్ని మరింత స్పూర్తిదాయకంగా మార్చింది.ఈ విధంగా, ప్రజారోగ్యం కాపాడేందుకు వైద్యులు చట్టపరంగా, నైతికంగా తమ బాధ్యతలు నిర్వహించాలన్న సంకల్పాన్ని పునరుద్ఘాటించిన ఈ కార్యక్రమం సూర్యాపేటలో వైద్య చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది.

# ఆదరణ సేవ ఫౌండేషన్ లో పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ నందు జిలుగుమాడు వాస్తవ్యులు మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకటరవి శిరీష దంపతుల చిన్న కుమార్తె రిహన్య శ్రేష్ట పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి పండ్లు స్వీట్లు కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన చేసిన కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు శ్రేష్ట కి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాస్టర్ చిరంజీవి గురుకుల ఇంగ్లీష్ లెక్చరర్ మారబత్తుల సుధాకర్ దోర్నాల రామకృష్ణ దోర్నాల కుటుంబ రావు దోర్నాల కోటేశ్వరరావు, పెసరమల్లి కృష్ణ మాదుగుల మరియదాసు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి.

# టెర్రరిస్టులకుబుద్ధిచెప్పిన ఆర్మీకి సెల్యూట్


-వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్
ప్రజాగొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



టెర్రరిస్టులకు బుద్ధి చెప్పేందుకు ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకార దాడులు విజయవంతంగా నిర్వహించిన భారత్ ఆర్మీకి వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలకోట్ల యాకూబ్ సెల్యూట్ తెలియజేశారు.ఆయన మాట్లాడుతూ...పహల్గాంలో అమాయకులైన పర్యాటకులపై టెర్రరిస్టులు దాడి చేసి 26 మందిని తమ కుటుంబ సభ్యుల ముందే కిరాతకంగా విచక్షణారహితంగా కాల్చి చంపడానికి ప్రతీకారంగా భారత్ ఎయిర్ ఫోర్స్,బార్డర్ లైన్కు వంద కిలోమీటర్ల లోపు ఉన్న ఉగ్రవాద క్యాంపులే టార్గెట్గా పాక్ లోని 4 పిఓకే లోని 5 ఉగ్రవాదుల స్థావరాలపై బుధవారం అర్ధరాత్రి మెరుపు దాడి చేసి టెర్రరిస్ట్ అడ్డాలను,మౌళిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసి,దుండగులను హతమార్చి తగిన బుద్ధిచెప్పడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు.ఇప్పటికైనా పాకిస్తాన్ టెర్రరిస్టుల పెంచి పోషించే దుష్ట బుద్ధిని విడనాడాలని లేనిచో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.దేశానికి ఇంకా ప్రమాదం పొంచి ఉన్నందున బార్డర్ ప్రాంతాలలోని ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

# వివాహ శుభకార్యాలలో పాల్గొన్న....- ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్...

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/మల్దకల్



జోగులాంబ గద్వాల నియోజకవర్గంలో ఈరోజు మల్దకల్, సద్దలోనిపల్లి, గుంటిపల్లి, అల్లపాడు, అనంతపురం, బీచుపల్లి, యాపలదిన్నె, గద్వాల పట్టణం నందు ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ మరియు కె.ఎస్. ఈవెంట్ హాల్ నందు పలు వివాహ శుభకార్యానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, నాయకులు విష్ణు,ప్రేమ్ రాజ్, రాజు, వెంకట్రాములు,వెంకటేష్,మీసాల కిష్టన్న,గొర్లతిమ్మప్ప,బంగిపరుష, బీచుపల్లి,భూపతినాయుడు, జమ్మన్న,నాగేష్,కార్తీక్,దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# మినీ గూడ్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక /కేసముద్రం/ మే/ 9



బీకేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో రాణి రుద్రమ దేవి మినీ గూడ్స్ యూనియన్ సమావేశం సంఘం అధ్యక్షులు బండి సంతోష్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశమునకుసంఘం గౌరవ అధ్యక్షులు కంచ వెంకన్న హాజరై మాట్లాడుతూ కార్మికులందరూ తమ హక్కుల కొరకు సమిష్టిగా పోరాడాలని అదేవిధంగా ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా అజ్మీర రమేష్, ఉపాధ్యక్షులుగా కాసు సాయి యాదవ్,కార్యదర్శిగా బానోత్ యాకూబ్,కోశాధికారిగా కొడారి సాగర్ ను గౌరవ సలహాదారులుగా కనుకుల రాంబాబు,అరిగే విజేందర్,కొమ్ము నరేష్,మునుకుంట్ల నరేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారుబీఅజ్మీర దీప్లా,కొమ్ము కుమార్,కంచ రాములు,గంధం శ్రీను,బోనగిరి శ్రీను,గోగు సతీష్,బానోత్ రాము,ఎస్కే పాషా,ఎండి షబ్బీర్,భూక్య పూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలుతప్పవు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):




వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎవరైన ప్రజలు ఇబ్బందులకు గురిచేస్తూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే వారిపై కఠిన చర్యలు వుంటాయని వరంగల్ పోలీస్ కమిషనర్ మందుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశాలతో పాటు,మద్యం దుకాణాల ముందు మద్యం సేవిస్తూ ఆ ప్రాంతం నుండి వచ్చిపోయే ప్రజలతో పాటు చిన్న పిల్లలు మరింత ఇబ్బందులకు గురౌవున్నట్లుగా పోలీసులకు పలు ఫిర్యాదులు రావడంలో దీనిపై స్పందించిన వరంగల్ పోలీస్ కమిషనర్ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే మందుబాబులపై చర్యలు చేపట్టేందుకు సిద్దమయ్యారు. ఇందుకోసం వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పగలు,రాత్రి సమయాల్లో మద్యం దుకాణం పరిసరాలతో పాటు నిర్మానుష్య ప్రదేశాల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించడంతో పాటు నిర్మాణంలో వున్న భవనాలు,మనుషులు నివాసం లేని పురాతన భవనాల్లో తనీఖీలు నిర్వహించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయడంతో నిన్నటి రోజు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూన్న నిన్న ఒక్కరోజే మొత్తం 221 మంది మందుబాబులపై సిటి పోలీస్ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ఇందులో అత్యధికంగా జనగామ డివిజనల్ పరిధిలో 57 కేసులు నమోదు కాగా,హన్మకొండ డివిజన్ పరిధిలో 42 కేసులు,ఘన్‌పూర్40,కాజీపేట 24,వర్ధన్నపేట 24,నర్సంపేట 24,వరంగల్ 10 చోప్పున కేసులు నమోదు చేయడం చేయడం జరిగిందని. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన మందుబాబులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అలాగే మద్యం దుకాణాల పరిసరాల్లో ఎవరు కూడా బహిరంగంగా మద్యం సేవించకుండా మద్యం దుకాణా యజమానులు తగురీతిలో చర్యలు తీసుకోవాలని లేకుంటే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇకపై ఎవరైన బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే డయల్ 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.



# ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారు రాజిరెడ్డికి నివాళులర్పించిన ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రెష్ యాదవ్

ఉప్పల్ నియోజకవర్గం 9 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి

ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బండారి రాజి రెడ్డి స్వర్గస్థులైనారు .వారి పార్ధివ దేహాన్ని రాష్ట్ర ఐటి,పరిశ్రమ, వాణిజ్యం,శాసనసభ వ్యవహారాల మంత్రి,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు, టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం ప్రస్తుత ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని కలిసి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగినది.




# శాంతి చర్చల ద్వారానే పరిస్కారం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఆపరేషన్ నిలిపివేయాలనే డిమాండ్తో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అందాల రంగారెడ్డి స్మారక విజ్ఞాన కేంద్రం సిపిఐ ఆఫీసులో కావలి యాదయ్య అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు పార్టీల ప్రజా సంఘాల నాయకులు సామాజికవేత్తలు పాల్గొని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాసు సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి. బిఆర్ఎస్ జిల్లా నాయకులు పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి. ఐద్వా రాష్ట్ర నాయకురాలు బట్టుపల్లి అనురాధ. ఏఐఎల్యు జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ మోహన్ నాయక్ కవి కట్టెల లింగస్వామి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా తదితరులు మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా మధ్యభారతంలో ఆపరేషన్ కదా పేరుతో ఆదివాసీల ఆననం జరుగుతుంది ముఖ్యంగా దండకారణంలో ఆదివాసుల కాళ్ళ కింద ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పి ఎందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని దశాబ్దాలుగా వీళ్ళు ఊరుతుంది అందుకోసమే ఆదివాసులను అడవి నుండి మాయం చేయాలనుకుంటుంది ఆదివాసులకు అండగా నిలబడిన మావోయిస్టులను ఎదివేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం కూడా జరిగింది అందుకోసం దేశ సరిహద్దుల్లో ఉండవలసిన లక్షల మిలటరీ సైన్యాన్ని మధ్యభారతంలో దింపి ఆపరేషన్ పేరుతో ఆదివాసులను హత్య చేస్తూ ఎన్కౌంటర్ పేరుతో కట్టుకథలు అల్లుతున్నారు. దండకారణ్యంలో నిక్షిప్తమై ఉన్న అపార ఒక నిజ సంపదను దోచి కార్పొరేట్లకు అప్పజెప్పడానికి కేంద్ర ప్రభుత్వం ఆదివాసులను హత్యలు చేస్తుంది ఈ హత్యలు ప్రజాస్వామ్యానికే ప్రమాదకరంగా మారి ప్రజాస్వామ్యాన్ని తీర ఆందోళన గురి చేస్తున్నాయి ఈ సమస్య యొక్క శాంతి చర్చల పరిష్కారం అనే నమ్ముతూ పౌర సమాజం హక్కుల సంస్థలు ఇటు ప్రభుత్వాన్ని అటు మావోయిస్టు పార్టీని శాంతి చేర్చాలకు ముందుకు రావాలని కోరాయి హక్కుల సంస్థల ప్రతిపాదనకు స్పందించిన మావోయిస్టు పార్టీ శాంతించింది అందుకో సానుకూల వాతావరణం కల్పించేందుకు తాత్కాలిక కాల్పుల విరమణ సిద్ధమని నాడు నేడు కూడా ప్రకటించింది ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చేర్చాల ప్రక్రియను ముందుకు తీసుకు వెళ్లాలని సూచించింది కానీ కేంద్ర ప్రభుత్వ స్పందించకపోగా పైగా తెలంగాణ చత్తీస్గఢ్ రాష్ట్రాల మధ్యన గల కర్రెగుట్టలపై భారీగా మెల్లగా నిందించి అడవిని చుట్టుముట్ట ఈ పరిస్థితి ఆదివాసుల హననానికే దారితీస్తుందని మనకు స్పష్టంగా తెలుస్తుంది ఇలాంటి ఆందోళనకార పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరొక రాష్ట్ర ప్రభుత్వం ఆపరేషన్ కగారితో తమకు ఎలాంటి సంబంధం లేదని చర్చలకు తాము సానుకూలంగా ఉన్నామని కేంద్ర ప్రభుత్వంతో ఈ అంశంపై మాట్లాడుతామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కర్రెగుటలలో తన బలగాలను పంపి ఈరోజు వారి మరణాలకు కారణమైందని ఆరోపించారు. ఈరోజు కర్రెగుట్టలో చనిపోయిన గ్రేహౌండ్స్ బలగాల మరణాలకు ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రశ్నించారు? ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పిల్లి శంకర్. సిపిఎం మండల కార్యదర్శి జి సైదులు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీను. సిపిఐ నాయకులు టంగుటూరి. జిల్లా నాయకుల ఆంజనేయులు చారి బీఎస్పీ మండల నాయకులు. మాదా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమోదించిన రాజకీయ తీర్మానాలు. 1. ఆపరేషన్ కాగర్ నీ వెంటనే నిలిపివేయాలి.

2. కర్రే గుట్టల పైనుంచి పార మిలిటరీ బలగాలను ఉపసరించుకోవాలి.

3. శాంతిని నెలకొల్పేందుకు వెంటనే కాల్పుల విరమణ ప్రకటించాలి.

4. కేంద్ర ప్రభుత్వ మావోయిస్టు పార్టితో శాంతి చర్చలు జరపాలని అన్నారు.



# రిహాన్య శ్రేష్ట పుట్టినరోజు సందర్భంగా మహా అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ దోర్నాల వెంకట రవి శిరీష దంపతుల చిన్న కుమార్తె రిహాన్య శ్రేష్ట జన్మదిన వేడుకలు ఘనంగా ఆర్కే ఫౌండేషన్ మరియు ఆదరణ సేవా ఫౌండేషన్ లలో నిర్వహించి మతిస్థిమితం లేనివారికి అనాధలకు అభాగ్యులకు స్వీట్లు ఫ్రూట్స్ పంపిణీ చేసి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ ఆదరణ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు దోర్నాల రామకృష్ణ మరియు నిస్సిహరిణి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు శ్రేష్ఠకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాస్టర్ చిరంజీవి గురుకుల ఇంగ్లీష్ లెక్చరర్ మారబత్తుల సుధాకర్ దోర్నాల రామకృష్ణ దోర్నాల కుటుంబరావు దోర్నాల కోటేశ్వరరావు పెసరమెల్లి కృష్ణ మాడుగుల మరియదాసు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితర ప్రముఖులతో కలిసి కొత్త మిట్టపల్లి సభలో

ప్రజా గొంతుక/ తల్లాడ / మే /9




దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనే పాకిస్థాన్ కుట్రలు,కుతంత్రాలను సమర్థవంతంగా తిప్పిగొడుతున్న రక్షణ దళాలకు మనమందరం సెల్యూట్ కొడదామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు.పహల్గాంలో అమాయకులైన పర్యాటకులను అమానుషంగా పొట్టన పెట్టుకున్న ముష్కరుల చర్యలను తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావుతో పాటు మనమంతా తీవ్రంగా ఖండించడం జరిగిందన్నారు.ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో రాజకీయాలకు అతీతంగా యావత్ దేశమంతా రక్షణ దళాలకు అండగా ఉందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కొత్త మిట్టపల్లిలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ స్వర్గీయ రాయల వెంకట శేషగిరిరావు విగ్రహాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేటీఆర్ కొంత అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నందున రోడ్డు మార్గంలో కాకుండా హెలికాప్టర్ ద్వారా ఇక్కడకు రావడం జరిగిందన్నారు.కేటీఆర్ గారికి దివంగత రాయల శేషగిరిరావుపై ఉన్న అభిమానంతో హెలికాప్టర్ ద్వారా ఇక్కడకు చేరుకోవడం జరిగిందని వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు పార్టీ అభివృద్ధికి,తల్లాడ ప్రాంత ప్రజల సంక్షేమానికి శేషగిరి రావు చేసిన సేవలను కొనియాడారు.బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ పర్యటనలో ఎంపీ రవిచంద్రతో పాటు పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, వనమా వెంకటేశ్వరరావు,రేగా కాంతారావు,బానోతు మదన్ లాల్,కందాళ ఉపేందర్ రెడ్డి,మెచ్చా నాగేశ్వరరావు,కొండబాల కోటేశ్వరరావు,హరిప్రియ నాయక్, నాయకులు లింగాల కమల్ రాజ్,దిండిగాల రాజేందర్,ఆర్జేసీ కృష్ణ, బమ్మెర రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

బడిబాట కార్యక్రమంలో ఎంఈఓ ఈ గురువారావు
ప్రజా ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని చౌటుప్పల్ మండలం ఎంఈఓ ఈ గురువారావు అన్నారు.శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమంలో భాగంగా చౌతుప్పల్ మండల పరిదిలొని దేవలమ్మ నాగవరం గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ గురువారావు మాట్లాడుతూ,ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలకు పంపి ఆర్థికంగా నష్టపోకూడదని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని తల్లిదండ్రులను కోరారు.ఫీజుల రూపంలో ప్రవేటు పాఠశాలకు చెల్లించే నగదును పొదుపు చేసినట్లయితే భవిష్యత్తులో పిల్లల పై చదువుకు ఉపయోగపడుతుందని తల్లిదండ్రులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలు రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం రాగిజావ సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్న భోజనం ఉంటుందన్నారు.దీనితో పాటు స్కాలర్షిప్ అవకాశం కూడా ఉంటుందని వివరించారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ కొండ ధనలక్ష్మి, ఉపాధ్యాయులు శివజ్యోతి, గీతారాణి,నిర్మల రాణి,రేవతి,శ్రీలత, ఏచూరి విజయ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా సేవాసదనము నందు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



హైదరాబాద్ వాస్తవ్యులు పాలపర్తి సుధాకర్ %×ాజ% చీఫ్ మేనేజర్ పాలపర్తి జయ దంపతుల వివాహ వార్షికోత్సవము సందర్భంగా మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము నందు అన్న వితరణ చేసినారు.పాలపర్తి సుధాకర్ జయ దంపతులకు వివాహ పర్షికోత్సవ శు భాకాంక్షలు మీరు ఇలాంటి పెళ్లిరోజులు మరెన్నో జరుపుకోవాలని మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషాలతో చల్లగా ఉంటూ మీ బాబు సిద్ధార్థ మంచి ఆరోగ్యంతో మంచి జ్ఞానం ఇవ్వాలని కోరుకుంటూ కోరుకుంటూ మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవుని ప్రార్థిస్తున్నాముపాలపర్తి ఉషారాణి మేడం ప్రోత్సాహంతో వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు అందరిని ప్రోత్సహిస్తూ వారు మాకు మా వెన్న అంటూ ఉంటూ మాకు సహకరిస్తున్న ఉషారాణి మేడమ్ కి కృతజ్ఞతలు. పాలపర్తి సుధాకర్ జయ దంపతులకు పెండ్లి రోజు సందర్భంగా మీ ప్రతి సంతోషము లోను మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగ పిల్లలను గుర్తుంచుకొని వారికి అన్న వితరణ చేస్తున్నందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రము మధిర 8328226423 9000328300

# అత్యధిక సార్లు రక్తదానం చేసిన కానిస్టేబుళ్ళను అభినందించిన

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్)





వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మూర్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కన్నె రాజు అలియాస్ స్విమ్మర్ రాజు,కెయుసి కానిస్టేబుల్ రవీందర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం అభినందించారు.వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవం పురస్కరించుకొని సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమంలో కానిస్టేబుల్ కన్నేరాజు 37వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేయగ,కానిస్టేబుల్ రవీందర్ 18 సార్లు రక్త దానం చేసినట్లుగా రెడ్ క్రాస్ సంస్థ కార్యవర్గ ప్రతినిధులు ముఖ్య అతిధి వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకరావడంతో కన్నె రాజు,రవీందర్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు ఇరువురు కానిస్టేబుళ్లకు సర్టిఫికెట్లను అందజేశారు.రాజు,రవీందర్ లను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ముఖ్యంగా ఏప్రిల్, మే మాసల్లో రక్త నిధుల్లో రక్తం కొరత ఏర్పడుతుందని.కావున కొరతను అదిగమించేందుకు యువత రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని సీపీ సూచించారు.

# ప్రమాదకరంగా మారిన ప్రధాన రహదారి

ప్రజా గొంతుక న్యూస్ మే 9 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



కొత్తగూడెం మున్సిపాలిటీలో రామవరం నుండి 14 నెంబర్ వరకు వెళ్లే ప్రధాన రహదారి నరకప్రాయంగా మారింది. రోడ్డు పూర్తిగా కుంగిపోయి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో ప్రయాణికులు నిత్యం భయం గుప్పిట్లో బతుకుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణిస్తే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి నెలకొంది. కొద్ది వేగం గా వెళ్తే ప్రమాదం జరిగే పరిస్థితులు నెలకొన్నాయి ఆ రహదారి పరిస్థితి తెలియని వాళ్లు వేగంగా ప్రయాణిస్తే ఎటో ఒక ప్రక్కకి వెళ్లి ప్రమాదం జరిగే పరిస్థితులు నెలకొన్నాయిప్రతిరోజు వందలాది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగించే ఈ ప్రధాన రహదారిని అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోంది. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లాలన్నా, ఇతర పనుల నిమిత్తం ప్రయాణించాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు."మా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నాం. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని భయం వెంటాడుతోంది" అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేకసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేదని వారు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి, ఈ ప్రధాన రహదారి దుస్థితిని గమనించాలని ప్రజలు వేడుకుంటున్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టి, ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కు చేరుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.చౌటుప్పల్ లోని వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. చౌటుప్పల్ మండలం దామర గ్రామంలో 23 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారుచౌటుప్పల్ లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల(కేజీబీవీ) ఆవరణలో 3.25 కోట్ల వ్యయం తో కస్తూరిబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల భవన నిర్మాణం,మౌలిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన చేసిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.జూనియర్ కళాశాల ను నిర్మించే ప్రదేశాన్ని కలియతిరిగి పరిశీలించి నాణ్యతతో భవనాన్ని నిర్మించాలని కాంట్రాక్టర్ కు సూచన కస్తూరిబా బాలికల పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించిన చుట్టుపక్కల వ్యక్తులు.సర్వే చేయించి కబ్జాలను తొలగించి,కేటాయించిన పూర్తి స్థలాన్ని తీసుకోవాలని ఎమ్మార్వోకు ఆదేశం.సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలో 6:45 లక్షల ప్రత్యేక అభివృద్ధి నిధులతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ నున్ ప్రారంభించి స్థానిక ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ ఛైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు నియోజకవర్గం ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్,టౌన్ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# డాక్టర్ పెడమర్తి రవిని మర్యాదపూర్వకంగా కలిసిన కోరిపల్లి శ్రీనివాస్

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడుమర్తి రవి ని ఖమ్మంలో జేఏసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మాదిగ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం నగరంలో కార్యాలయం నందు శాలువా కప్పి పూల బొకే ఇచ్చి సన్మానించిన మాదిగ అనుబంధ సంఘాల నాయకులుఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు జిల్లా విజయకుమార్ ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంకా వెంకటేశ్వర్లు మాదిగ డక్కలి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డేవిడ్ రాజ్ బుడగ జంగాల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్న గంగయ్య చర్మకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఇటికాల లత డక్కల సంఘం జిల్లా అధ్యక్షులు సురేష్ మరియూజంగం వెంకయ్య కుక్కల కృష్ణ తగరం నాగరాజు పుల్లూరి శ్రీనివాస్ సతీష్ సురేష్ ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అధికారులనువెంటనే సస్పెండ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్
ప్రజా గొంతుక ప్రతినిధి / హనుమకొండ మే 9 :



హనుమకొండ జిల్లా కేంద్రంలో ప్రైవేటు కార్పొరేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారులును డిఈఓ, డిఐఇఓ లను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు శుక్రవారం కాకతీయ యూనివర్సిటీలోనీ గెస్ట్ హౌస్ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హన్మకొండ నగరంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించకుండా ప్రైవేట్ కార్పొరేటు స్కూల్స్ ప్రైవేటు కార్పొరేటు జూనియర్ కళాశాలలు నగరంలో పెద్దపెద్ద హోల్డింగ్లు ఏర్పాటు చేస్తూ ప్రచారం నిర్వహిస్తూ విచ్చలవిడిగా సమ్మర్ క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తూ వారి దగ్గర వేల లక్షల రూపాయల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు ఈ విషయంపై స్థానిక విద్య శాఖ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందించడం లేదన్నారు వారు అందుబాటులో ఉండడం లేదు వారు ఎక్కడున్నారో కలిసి సమస్యలను చెబుదామంటే కూడా ఫోన్ చేస్తే కూడా లేపడం లేదు అన్నారు హనుమకొండ నగరంలో కొన్ని ప్రైవేట్ కార్పొరేటు పాఠశాలలు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకున్నా కూడా స్కూల్స్ ను ప్రారంభం చేసి అలాగే హనుమకొండ నగరంలో ఐఐటి అకాడమీ ల పేరుతో నిర్వహిస్తూ ఎలాంటి అనుమతులు లేకున్నా కూడా ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అందులోనే జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేసుకొని విద్యార్థులను చేర్చుకుంటూ అక్రమంగా నడిపిస్తున్నారు ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదని మేము అడుగుతున్నామన్నారు వెంటనే ఈ విషయంపై స్థానిక జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులను సస్పెండ్ చేసి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేటు విద్య సంస్థలను మూసివేసి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులను నమోదు చేయాలన్నారు లేదంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మల్లేష్ ,పవన్ ,అజయ్, భరత్ ,సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులపై కాల్పులు ఆపి శాంతి చర్చలు జరపాలి.

సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ.
(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మావోయిస్టులపై కాల్పులు ఆపి శాంతి చర్చలు జరపాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. చండూరు మండల పరిధిలోనినేర్మట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని, కేంద్రం బూటకపు ఎన్ కౌంటర్ల ద్వారా మావోయిస్టులను టార్గెట్ చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం సిగ్గుచేటని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. మావోయిస్టులు తమ సిద్ధాంతాల ప్రకారం అణచివేతకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని ప్రజలను దోపిడి వ్యవస్థను దోచుకుంటున్న వేల, కాపాడాల్సిన వారు కార్పొరేట్ వర్గాలకు కొమ్ము కాస్తున్నారని ఆయన అన్నారు. అలాంటి పరిస్థితులలో ప్రశ్నిస్తున్న మావోయిస్టులను కాల్చి చంపడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన అన్నారు. ప్రభుత్వాలు ప్రజల హక్కుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా ఆ హక్కుల కోసం పోరాడే వారిని శత్రువులుగా చూడడం సరి కాదని ఆయన అన్నారు. ఆర్థిక, సామాజిక అంతరాలను తగ్గించే పద్ధతిలో పనిచేయాలని ఆయన అన్నారు. దేశ పౌరులను శత్రువులుగా పరిగణించే వైఖరిని మార్చుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కర్రెగుట్టలో కూంబింగ్ ఆపి శాంతి చర్చలు జరపాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శిఈరటి వెంకటయ్య,సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి బల్లెం స్వామి, నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# అతివలను వివస్త్రగా నిలబెట్టే వికృత క్రీడా అందాల పోటీలు

ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 16వ వార్డులో సభ్యత్వ క్యాంపియన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ విశ్వవీధిలో అతివలను వివస్త్రగా నిలబెట్టే వికృత క్రీడా అందాల పోటీలు తెలంగాణలో నిర్వహించొద్దని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో మగ్గుతుంటే అందాల పోటీలు నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. స్త్రీ ఆత్మ గౌరవాన్ని భంగపరిచే ఈ అందాలను పోటీలను ప్రతిఘటిద్దామని అన్నారు. విద్య,వైద్యం,ఉద్యోగంపై దృష్టి పెట్టి కార్మికుల వేతనాలు సరిగ్గా ఇవ్వలేని ప్రభుత్వం ప్రజల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగుపరిచే విధంగా ప్రభుత్వాలు పనులు చేపట్టాలని ప్రభుత్వానికి ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేని అందాల పోటీలను నిర్వహించి బడా పెట్టుబడిదారులకు బిజినెస్ మాన్ లకు ఉపయోగపడే పోటీలను రేవంత్ రెడ్డి పెడుతున్నారని అన్నారు. మహిళల్లో వాళ్లపై వాళ్లకు ఉన్న ఆత్మవిశ్వాన్ని కోల్పోయే విధంగా పోటీలకు అనుమతించి రాష్ట్ర ప్రభుత్వం మీద ఉన్న విశ్వాసాన్ని పోగొట్టుకున్నారు. కాబట్టి ఇచ్చిన హామీలు అమలుపరిచి ప్రజల్లో విశ్వాసాన్ని తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు అవ్వరు రామేశ్వర్, జిల్లా కమిటీ సభ్యురాలు బత్తుల జయమ్మ పట్టణ నాయకురాలు చింతల రజిత, యాదమ్మ, సంధ్య, దేవేంద్రమ్మ, పుష్ప, వీణ, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

సిఐటియు వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



వరంగల్ ఎంజీఎం సెంటర్లో ఆటో కార్మికుల ఆధ్వర్యంలో మే 20న దేశవ్యాప్త సమ్మెను గోడ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కల రామస్వామి అధ్యక్షులు సాగర్ ఆటో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి మహబూబ్ పాషా పాల్గొని మాట్లాడుతూ.....రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20న సార్వత్రిక సమ్మెలో ఆటో కార్మికులం భాగస్వాములమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి. హంజత్,సుమంత్,శ్రీనివాస్,ఎస్.డి.యాకు పాషా,కనుక స్వామి,దేవేందర్,జానీ,ఎండి హమీద్,ఎస్ కే.దస్తగీర్,ఇమ్రాన్,వెంకట్ నారాయణ,యాదవ్ వహీద్,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల వీరుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి

ఎం సి పి యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న
ఎం సిపిఐ యు ఆధ్వర్యంలో ఘనంగా భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి
ప్రజా గొంతుక న్యూస్,(మే9) సూర్యాపేట:



ఎం సిపిఐ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బి ఎన్ రెడ్డి విగ్రహం దగ్గర పార్టీ ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె నజీర్ అధ్యక్షతన 17వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం కామ్రేడ్ బీఎన్ విగ్రహానికి ఘనంగా పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరామ్ సాగర్ రెండవ దశ సాధన ప్రదాత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఎం సిపిఐ యూ పోలిట్ బ్యూరో సభ్యులు,మాజీ ఎంపీ ఎర్ర జెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండలం కరిరాల కొత్తగూడెం గ్రామంలో ధనిక భూస్వామ్య కుటుంబంలో జన్మించిన బి.యన్ రెడ్డి చిన్న వయసులో ఎర్రజెండా చేతబట్టి పేద ప్రజల కోసం పోరాటం చేశారని రెండుసార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు ఎంపీగా ప్రజలు గెలిపించుకున్నారని పార్లమెంట్ అసెంబ్లీలలో ప్రజల కోసం నిత్యం పోరాటాలు నిర్వహించి శ్రీరామ్ సాగర్ రెండో దశ కాలువను సాధించారని అన్నారు. రామన్నపేట నుండి నడికుడి వరకు రైలు మార్గాన్ని సాధించిన గొప్ప పోరాట యోధుడు ఆ పోరాట వీరుడి 17వ వర్ధంతి సందర్భంగా శ్రీరామ్ సాగర్ రెండవ దశకు బి.యన్ రెడ్డి గారి పేరు నామకరణ చేయాలని చేసే వరకు పార్టీ నాయకత్వంలో పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మస్కుల మట్టయ్య, పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, పార్టీ పట్టణ కార్యదర్శి నక్క శ్రీనివాస్, పట్టణ నాయకులు లింగంపల్లి రాజు, ఓంకార్, సోమ గాని వెంకన్న, పవన్ కుమార్, సతీష్, కనుకు సతీష్, తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహ శుభకార్యాలకు హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు..

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర లోని రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న మధిర కు చెందిన ఉపాధ్యాయులు పగిడిపల్లి జ్యోతి కుమారుడు ఇన్కమ్ ట్యాక్స్ ఆఫీసర్ హేమంత్ మరియు రిటైర్డ్ సీఐ నూనె వెంకటేశ్వర్లు కుమార్తె వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం బోనకల్ మండలం జానకీపురం గ్రామంలో చిలకా దాసు కుమారుడు వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జానకీపురం గ్రామ మాజీ సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు చిలకా శివ రుద్రపోగు సుధాకర్ షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేటలోవిద్యుత్ నిలిపివేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మే 9 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో సబ్ స్టేషన్ నందు 33 /11 కెవి నిర్వహణ పనులు చేస్తున్నందున శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు కరెంటు నిలిపివేయడం జరుగుతుంది కావున మండల ప్రజలు సహకరించాలని ఏఈ చందులాల్ తెలిపారు.



# ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ప్రజా గొంతుక/మల్యాల

మల్యాల మండలంలోని రాజారం గ్రామానికి చెందిన శివరాత్రి గంగరాజం అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ని సంప్రదించగా వెంటనే 2 లక్షల రూపాయల ఎల్వోసి అందచేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే సత్యంకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలోమల్యాల వ్యవసాయ మార్కెట్ ఛైర్మెన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శనిగరపు తిరుపతి, నక్క అనిల్, బండి రవి గౌడ్,మోత్కూల నర్సయ్య,బారతపు వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# మమతహాస్పిటల్ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజలకు మెరుగైన వైద్య సేవల అందించాలి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
షాద్ నగర్ /మే 08,(ప్రజా గొంతుక)




ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన మమత హాస్పిటల్‌ను శుక్రవారం రోజు షాద్‌నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించింది. అనంతరం అక్కడి వైద్య సేవలపై ఆసక్తి కనబరిచి డాక్టర్లను అడిగి వివరణలు తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నదే తమ ఆశయమని చెప్పారు. ప్రజల మద్దతుతో హాస్పిటల్ విశ్వాసాన్ని సంపాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డా. భానుష్ చంద్ర, శ్యామ్ రెడ్డి, గ్రామ ప్రముఖులు శ్యామ్ సుందర్, బాలరాజు గౌడ్, అంబటి రాజు, అందే మోహన్, శ్రీనివాస్, ఖదీర్, శ్రీశైలం, వెంకటేష్ గుప్తా, పులిమామిడి రాజేష్ గౌడ్, రాము ముదిరాజ్, అజయ్, భరత్, రాహుల్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సైనికులకు మద్దతుగా పూజలు అభిషేకాలు

ప్రజా గొంతుక గజ్వేల్



ఆపరేషన్ సింధూర్ లో ధైర్యంగా పోరాడుతున్న భారత సైన్యం పాకిస్తాన్ పై విజయం సాధించాలని కోరుతూ శుక్రవారం శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద సీతారాములకు లిఖిత శ్రీరామ నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా సైన్యానికి మద్దతుగా ఇవ్వాలని పూజలు నిర్వహించాలని దేవాదయశాఖ సూచన మేరకు అద్దాల మందిరం వద్ద పూజలు నిర్వహించామన్నారు.ప్రతి సైనికుడు వీరోచితంగా పోరాడి పాకిస్తాన్ పై విజయం సాధించాలని కోరామన్నారు.ఆపరేషన్ సింధూర్ 2 విజయం తప్పకుండ సాధిస్తుందని, భారత్ ఎదురులేని శక్తిగా ఎదుగుతుందన్నారు.



# కాంగ్రెస్ పార్టీ లో చేరిక


ప్రజా గొంతుక న్యూస్,(మే9) సూర్యాపేట:

జిల్లా ఆత్మకూరు మండలం బొప్పారం గ్రామానికి చెందిన గోపగాని రవికుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షునిగా రాజీనామా చేసి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏఐసీసీ సభ్యులు శ్రీరామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరారు. అనంతరం గోపగాని రవికుమార్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా నడుచుకుంటానని,మండల స్థాయిలో గ్రామస్థాయిలో , కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కొరకై కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, రైట్ టు ఇన్ఫర్మేషన్,రైట్ టు ఎడ్యుకేషన్, నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ స్కీమ్ లాంటి చట్టాలను పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిందన్నారు.. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఒక కార్యకర్తగా తన వంతు బాధ్యతగా నిర్వహిస్తానన్నారు.. సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి, శ్రీరాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, శ్రీ కొప్పుల వేనారెడ్డి, నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్ల కరుణాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుడు కందాల రాంరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీచేసినకాంగ్రెస్‌నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

ప్రజా సంక్షేమమే మన తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా సాగుతున్న మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ మన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో లక్ష్మీపురం గ్రామం లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కన్నం చిరంజీవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొగరు విద్యాసాగర్ స్వామి అంబరగొండ రాజేశ్వరరావు గొట్టిముక్కుల సంజీవరెడ్డి ముద్దమల్లయ్య వాడికారు ఆనందరావు మంద పద్మారావు బొమ్మగాని రాజబాబు దేవులపల్లి రాజమౌళి కిసర్ కుమార్ బొల్లు సంపత్ గడల రాజు ముద్దం యుగేందర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు




# స్వదేశీ గమన శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



విదేశీ పర్యటన ముగించుకొని నేడు హైదరాబాద్ చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క కి స్వాగతం పలికిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు గౌరవ మల్లు భట్టి విక్రమార్క నందిని విక్రమార్క తనయులు సహేంద్ర విక్రమాదిత్య డిగ్రీ కాన్వకేషన్ సందర్భంగా అమెరికా వెళ్లి తన పర్యటన ముగించుకొని నేడు తెల్లవారుజామున హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న సందర్భంగా మల్లు నందిని విక్రమార్క ని కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య తదితరులు.



# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు కళ్యాణోత్సవ ఆహ్వానం

నర్సింగ్ మందిర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణానికి ఏర్పాట్లు పూర్తి
ఆహ్వాన పత్రాన్ని అందజేసిన మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్, దేవాలయ కమిటీ సభ్యులు శంషాబాద్, మే 9(ప్రజా గొంతుక)

శంషాబాద్ పరిధిలోని నర్సింగ్ మందిర్ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరగబోయే కళ్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవ్వాల్సిందిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ని మాజీ కౌన్సిలర్ ఆయిల్ కుమార్ దేవాలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా కలుసుకొని ఆహ్వాన పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా కళ్యాణోత్సవ విశిష్టతను ఎమ్మెల్యేకి వివరించారు. స్వామివారి కళ్యాణం భక్తిశ్రద్ధలతో, సంప్రదాయ మంగళ వాయిద్యాల మధ్య, వేద మంత్రోచ్చారణలతో జరగనుంది. పున్యాహవచనం, లక్ష్మీనరసింహ హెూమం, విష్ణుసహస్రనామ పారాయణం వంటి విశిష్ట పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.భక్తుల రాకపోకల దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో శుభ్రత, తాగునీటి వసతి, కుర్చీలు, షేడ్స్ ఏర్పాటు చేయడంతో పాటు భద్రతా చర్యలు, ప్రసాదం పంపిణీ ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోలీస్ శాఖ సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ, భద్రత కల్పనకు కార్యాచరణ సిద్ధమైంది.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు, గ్రామస్తులు కలసికట్టుగా కృషి చేయాలని ఆయిల్ కుమార్ పిలుపునిచ్చారు.

# శాంతి భద్రతలపై డిప్యూటీ సీఎం

## భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కీలక సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పాకిస్తాన్ లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని శాంతి భద్రతలపై ఈరోజు సాయంత్రం కీలక సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు శాంతి భద్రతలపై ముందస్తుగా చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు డిప్యూటీ సీఎం సాయంత్రం నాలుగు గంటలకు సచివాలయంలో అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు,పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు,డిజిపి జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సీఎమ్ఓ జయేష్ రంజన్,హైదరాబాద్ కమిషనర్ సివి ఆనంద్, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి,రాచకొండ కమిషనర్ సుధీర్ బాబులతో డిప్యూటీ సీఎం సమావేశం నిర్వహించనున్నారు.

# మే 20 సార్వత్రిక సమ్మెను విజయవంతం చేద్దాం

శంషాబాద్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మే 20 సమ్మెను విజయవంతం చేద్దాం!
ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు శంషాబాద్ /మే 08/ప్రజా గొంతుక )





కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక కోడ్లను వ్యతిరేకిస్తూ మే 20న దేశవ్యాప్తంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరగనున్న సార్వత్రిక సమ్మెకు ప్రజా మద్దతు అవసరమని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శంషాబాద్‌లో మే 20 సమ్మెకు సంబంధించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అధ్యక్షత వహించారు. జంగయ్య మాట్లాడుతూ కేంద్రం 44 పాత కార్మిక చట్టాలను రద్దు చేసి తీసుకొచ్చిన నాలుగు కొత్త కోడ్లు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు ప్రతి కార్మికుడు మే 20 సమ్మెలో భాగస్వామిగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కే. రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బాతరాజు నరసింహ, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే. చందు యాదవ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే. నర్సింహారెడ్డి, వడ్ల సత్యనారాయణ, ఎస్. మల్లేష్, రమావత్ సక్రూ నాయక్, నర్రగిరి బాబురావు, కే. రాజు, నారాయణ, మహదేవ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# మే10 న చలో వరంగల్

జూన్ 2 వ తారీకు వరకు తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
జోగు అంజన్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మే 10న శనివారం మధ్యాహ్నం రెండు గంటలకు హనుమకొండ ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్న దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశానికి వరంగల్. హనుమకొండ .ములుగు. భూపాలపల్లి. మహబూబాబాద్ .జనగామ ఖమ్మం .కొత్తగూడెం సూర్యాపేట .భువనగిరి. నల్లగొండ జిల్లాల ఉద్యమకారులు మహిళా ఉద్యమకారిని లు వివిధ జిల్లాలలో రాష్ట్ర బాధ్యతలు తీసుకున్న నాయకులు. నాయకు రాళ్లు.కుల సంఘాలు. ప్రజా సంఘాలు. కవులు కళాకారులు మహిళా కళాకారులు. రాష్ట్ర రాజకీయ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై మీ యొక్క సంఘీభావం తెలియజేయగలరని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న కోరారు రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేద్దామని. ప్రకటించిన జిల్లాల ఉద్యమకారులు .ఉద్యమ నాయకు రాళ్లు గొంతు వినిపించి ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పిడికిలెత్తి తేనెటీగల్లా కదిలి విజయవంతం చేసుకుందామని అంజన్న పిలుపునిచ్చారు.గ్

# విజయవంతమైన భూభారతి రెవెన్యూ సదస్సు


ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్




బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో తెలంగాణ భూభారతి చట్టం 2025 రెవిన్యూ సదస్సులకు హాజరై బోనకల్ తాసిల్దార్ పున్నం చందర్ కి రైతుల సమస్యలను వివరిస్తున్న మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సతీష్ గ్రామ రైతులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 9 (ప్రజా గుంతక):



శ్రీ యుత కమీషనర్ ఆదేశముల ప్రకారం ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము , మల్దకల్ గ్రా, మం , గద్వాల జిల్లా యందు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ప్రతి ఒక్కరం ఇప్పుడు ఒక సైనికుల్లా పని చేయాలని ఏకతాటిపై నిలుచని దేశానికి అండగా ఉండాలని పిలుపు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు కార్యనిర్వహణ అధికారి యం. సత్య చంద్రారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి చంద్రశేఖర రావు మద్దెల బండ నారాయణ ఈరన్న,రాముడు ఉప్పరి నారాయణ కొంకతి నరేందర్ నాయకి మధు అశోక్, శీను తదితరులు పాల్గొన్నారు.



# చింతరేవుల ఆంజనేయస్వామి ని దర్శించుకున్న...

- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మే 9 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల పరిధిలోని పెద్ద చింతరేవుల ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారిని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీక రించారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు ఉన్నారు.

# పవన్ కల్యాణ్ పట్లప్రేమకుఅర్థంచెప్పినపేరంటాలు

వేగులమ్మ తల్లికి గరగ మొక్కుకున్న 96 ఏళ్ల పెద్దమ్మకు సన్మానం"పవన్ నందు ప్రజలకు ఆశ %-% అమ్మవారికి మొక్కు తీర్చుకున్నానన్న ఆనందం" పిఠాపురం, మే 9(ప్రజా గొంతుక)



పవన్ కళ్యాణ్ అంటే ఆరాధన%ొ% నాయకుడిగా కాదు, కుటుంబ సభ్యుడిగా చూస్తూ, దేవుడితో సమానం చేస్తూ ఒక తల్లి తన మనసులోని ప్రేమను గర్వంగా చూపించారు. యు.కొత్తపల్లి మండలం కొత్త ఇసుకపల్లికి చెందిన 96 ఏళ్ల పోతుల పేరంటాలు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ విజయం కోసం వేగులమ్మ తల్లికి పోర్లు దండాలు పెట్టి, "విజయం వస్తే గరగ చేయిస్తా" అని మొక్కుకున్నారు.తన నెల పింఛన్ సొమ్ము నుంచి రూపాయిపై రూపాయి పొదుపు చేసి, మొత్తం రూ.27,000తో గరగ చేయించి, అమ్మవారికి సమర్పించారు. ఇది తెలిసిన వెంటనే, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తన క్యాంప్ కార్యాలయానికి ఆమెను ఆహ్వానించి, ఆమెతో ఆత్మీయంగా భోజనం చేసి, ఒక చీర, మరియు రూ.1,00,000 నగదు సన్మానంగా అందజేశారు.ఆప్యాయతతో, కళ్లల్లో ఆనందబాష్పాలతో పవన్ కళ్యాణ్ చెప్పిన మాటలు అందరినీ కలిచివేశాయి"నాన్నబ్రతికుండి ఉంటే మీకందించిన ఈ ప్రేమను చూస్తే ఆయన గర్వపడేవారు. మీ ఆశీస్సులు నాకు బలమవుతాయి" అని పేర్కొన్నారు.పేరంటాలు కూడా భావోద్వేగంతో స్పందిస్తూ,పవన్ బిడ్డలా ఉంది. ప్రజల భవిష్యత్తు కోసం పుణ్యం చేస్తున్నాడవాడి బతుకుదెరువు చల్లగా ఉండాలి" అని ఆశీర్వదించారు.ఈ సందర్భం పిఠాపురంలో మానవతా భావోద్వేగాలకు అద్దం పట్టింది. ప్రజల అభిమానానికి పవన్ కళ్యాణ్ చూపించిన సద్వినయం, పాదాభివందనంగా నిలిచిపోయింది.

# ప్రభుత్వవైద్యునిపైచర్యలు తీసుకోవాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పడిదల రవికుమార్ మాదిగఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేత
ప్రజా గొంతుక న్యూస్,(మే9) సూర్యాపేట:



జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్ మాదిగ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వైద్యాధికారి కోటాచలం కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన అనంతరం రవి కుమార్ మాట్లాడుతూ సదరు డాక్టర్ పుల్లెంల శ్రీధర్ ఈనెల ఒకటో తారీఖున ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయనని డిఎంహెచ్ఓ కు లెటర్ ఇచ్చాడని కానీ రిజైన్ లెటర్ ను తుంగలో తొక్కి ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం ఓ పేషెంట్ ను తీసుకెళ్లగా నిబంధనలు విస్మరించి వైద్యం చేస్తున్నాడని తెలిపారు. ఇటీవల తెలంగాణ మెడికల్ కౌన్సిల్ సభ్యులు, ఐఎంఏ సభ్యులు, నకిలీ డాక్టర్లు, నకిలీ రేడియాలజిస్టులపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు, పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. కానీ నిబంధనలు పాటించకుండా వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. మాదిగ కులం పేరుతో అవమానపరిచేలా దూషించటం ప్రభుత్వ వైద్యాధికారిగా సిగ్గుచేటని విమర్శించారు. నిబంధనలు పాటించకుండా ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రైవేట్ ఆస్పత్రులలో వైద్యం చేస్తున్న ప్రభుత్వ వైద్యాధికారులపై చర్యలు తీసుకోని యెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య, సూర్యాపేట మండల అధ్యక్షులు చింత సైదులు, ఎమ్మార్పీఎస్ నాయకులు సాయి, శ్రవణ్, తదితరులు ఉన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం పీరంపల్లి గ్రామ 132 బూత్ కమిటీని బీజేపీ ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్,బీజేపీ మండల కార్యదర్శి సుంకు మల్లేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది.బూత్ అధ్యక్షులుగా ఎర్రం రమేష్ ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది.ఈ సందర్భంగా మండల కార్యదర్శి సుంకు మల్లేష్ మాట్లాడుతూ గ్రామంలో బీజేపీ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకట్రాములు,మొగులయ్య, సంతోష్,నరేష్,భీమ,తదితరులు పాల్గొన్నారు.



# కబ్జా కోర్లవలలో నుండి తురకకుంటను కాపాడండి

వీసీకే పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పున్నీలు గ్రామంలోని బాబాయ్ కుంట (తురకకుంట)ను కాపాడటం గురించి అయినవోలు మండలం పున్నే లు గ్రామంలో తురక కుంట ను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేసి ప్లాట్లు గా మార్చి అమ్ముతున్నారని,తుర్కకుంటను ఆక్రమించిన రియల్టర్ల మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విముక్త చిరుతల కచ్చి(విసికె)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.వందల ఏండ్లుగా ప్రజలకు వ్యవసాయానికి ఉపయోగపడుతున్న బాబాయ్ కుంట తురక కుంట అని కూడా పిలుస్తారు రియల్ ఎస్టేట్ వారు ఆక్రమించి ఫ్లాట్ చేసి అమ్ముతున్నారని,ఈ కుంట యొక్క ఎఫ్ టీ ఎల్ మరియు బఫర్ జోన్ ను అధికారులు గతంలో నిర్ధారించారు చెరువులు కుంటలు అక్రమ కబ్జాకు గురికాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో కొంతమంది రియల్టర్లు తుర్కకుంటను ఆక్రమించి,అమాయకులైన ప్రజలకు లక్షల రూపాయలకు అమ్ముతున్నారని విసికె వర్కింగ్ ప్రెసిడెంట్ చెరిపెల్లి ఆనంద్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.హనుమకొండ జిల్లా పరిధిలోని చెరువులు కుంటలు వాగులు ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని వాటిని కాపాడాలని విసికె అనుమకొండ జిల్లా కమిటీ పోరాడుతున్నదని ఆయన ఈ సందర్భంగా అన్నారు.చెరువును కబ్జా చేస్తున్న వాళ్ల మీద చర్యలు తీసుకోకపోతే,విసికె ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధపడుతుంది అని చెరిపెల్లి ఆనంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా వైదిక పార్టీ అధ్యక్షులు కన్నాల రవి, జిల్లా నాయకుడు సుమన్ బాబు తదితరులు కలెక్టర్ ను కలిశారు.

# శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం మే 9,



ఈరోజు పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం మండల్ భారతినగర్ డివిజన్ పరిధిలోని ఈఎస్ఐ ఫెన్సింగ్ ఏరియా లో శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరైన పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ,రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య .అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్, కొండల్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# నిషేదిత మావోయిస్టు పార్టీకి చెందిన 38 మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మావోయిస్టు పార్టీకి చెందిన (38) మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోవడం జరిగింది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు మరియు 81 బెటాలియన్%&%141 బెటాలియన్ సిఆర్పిఎఫ్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలు మరియు "ఆపరేషన్ చేయూత" కార్యక్రమం ద్వారా లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ పోలీసు శాఖ కల్పిస్తున్న సౌకర్యాల గురించి తెలుసుకుని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి నిర్భయమైన జీవితం గడపాలని నిర్ణయించుకొని వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న (38) మంది మావోయిస్టు సభ్యులు, ముగ్గురు మహిళా సభ్యులతోపాటు ఎస్పీ ముందు లొంగిపోయారు.తెలంగాణ ప్రభుత్వం మరియు తెలంగాణ పోలీసు శాఖ లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు అందిస్తున్న పునరావాస సౌకర్యాలకు ఆకర్షితులై వివిధ క్యాడర్లలో ఉన్నవారు తమ ఆయుధాలను విడిచిపెట్టి పోలీసుల ఎదుట లొంగిపోవడం జరుగుతుంది.లొంగిపోయిన అనంతరం వారికి చెందాల్సిన ప్రతిఫలాలను కూడా తక్షణమే అందేలా తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయాన్ని గ్రహించి ఇక్కడ లొంగిపోవడం జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం అందించే సౌకర్యాలను పొందుతూ తమ కుటుంబ సభ్యులతో కలిసి లొంగిపోయిన వారు ప్రశాంత జీవనాన్ని గడుపుతున్నారు. ఈ సంవత్సరం జనవరి-2025 నుండి ఇప్పటివరకు నిషేధిత మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేసిన 265 మంది మావోయిస్టుసభ్యులు వివిధ హోదాలలో కొత్తగూడెం పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగింది.గత కొంతకాలంగా నిషేధిత మావోయిస్టు పార్టీ, ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసీ ప్రజలు జీవనం సాగించడానికి నిత్యం సంచరించే ప్రదేశాలలో మందుపాతరలను అమర్చుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ నాయకుల దుశ్చర్యలతో ఆదివాసీ ప్రజలు భయభ్రాంతులకు గురవుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది అమాయక ఆదివాసీలను పోలీసు ఇన్ఫార్మర్ల పేరుతో అతికిరాతకంగాచంపడం.హింసించడం జరుగుతున్నది.మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న సభ్యులు స్వచ్ఛందంగా పోలీసుల ఎదుట లొంగిపోయి వారి కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవితం గడపాలని కొత్తగూడెం పోలీసు తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం.లొంగిపోవాలనుకునే మావోయిస్టు సభ్యులు తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో గాని లేదా జిల్లా ఉన్నతాధికారుల వద్ద గాని సంప్రదించాలని విజ్ఞప్తి చేస్తున్నానిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన (38) మంది సభ్యులు జిల్లా ఎస్పీ ఎదుట లొంగుబాటు.ము. లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు పునరావాస జీవనోపాధికల్పించడం కోసంతెలంగాణ ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలు అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ కృషి చేస్తుంది.తెలంగాణపాంతానికిచెందిన మావోయిస్టుఅగ్రనాయకులు జన జీవనస్రవంతిలో కలిసినటయితే, వారికి పత్యేకమైె నగదు. పునరావాస సదుపాయాలు కల్పించడానికి పోలీసు వారు కృషి చేస్తున్నారు.

# జోహార్ అమరవీర జవాన్ మురళి నాయక్

మేడిపల్లి మండలం 9 మే 2025 ప్రజా గొంతుక ప్రతినిధి




మంచిర్యాల శ్రీనివాస్ భారత దేశ సరిహద్దు ప్రాంతాలలో నివాసముంటున్న అమాయక ప్రజలపై పాకిస్తాన్ సైన్యం జరిపిన దాడిని అడ్డుకొని, తన తోటి భారతీయుల రక్షణ కొరకు, భారత మాత సేవలో తన ప్రాణాలను ధారపోసి అమరుడైన వీర జవాన్ మురళీ నాయక్ గారికి జోహార్లు.. ఆయన కుటుంబ సభ్యులకు.. ప్రజలందరి తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,దేశ రక్షణ కోసం అమరవీర జవాన్ మురళీ నాయక్ చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తుందని, వారి త్యాగానికి దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని సవినయంగా గుర్తుచేస్తున్నాము.

# ప్రజలే దేవుళ్లు వారే నా శక్తి శంకర్

ప్రతి ఒక్కరి గుండెల్లో నిలిచేలా పని చేస్తున్నాను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్/మే 09(ప్రజా గొంతుక): ప్రజల నాడిని తెలుసుకుంటూ, వారి అవసరాలను ముందుగా గుర్తించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవడమే తన ముఖ్య లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ప్రజలే తనకు దేవుళ్లని పేర్కొంటూ, వారి ఆశీర్వాదాలే తనకు శక్తినిస్తున్నాయని వ్యాఖ్యానించారు.ప్రతిరోజూ క్యాంపు కార్యాలయంలో ప్రజలతో కలుసుకొని విన్నపాలను స్వీకరిస్తున్నామని తెలిపారు. విద్య, ఆరోగ్యం, రహదారులు, నీటి సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.నాయకుడు ప్రజల మధ్య ఉండాలి. వారి బాధలు వింటూ, వెంటనే పరిష్కారానికి మార్గం చూపాలి. నాతో ప్రజలు నేరుగా మాట్లాడే పరిస్థితిని కల్పించాను. ఇది నాకు గర్వకారణం," అని వివరించారు.ఇప్పటికే నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, అవసరమైతే రాష్ట్ర స్థాయి అధికారులను కూడా కలిసి ప్రాజెక్టులకు నిధులు రాబడుతున్నామని వివరించారు.సామాన్యుడి ఇంటి గుమ్మం దాటి ప్రజాసేవ సాగిస్తున్నా"&"% అదే నిజమైన ప్రజాప్రతినిధిగా నా కర్తవ్యాన్ని నెరవేర్చడంలో ఆనందం కలుగుతుంది" అని వ్యాఖ్యానించారు.

# నూతన సబ్ స్టేషన్ భూమిపూజ కార్యక్రమం

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



గొర్రెకుంటలో నూతన సబ్ స్టేషన్ కొరకు కొండేటి కొమర రెడ్డి ఆధ్వర్యంలో ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ వారితో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సబ్ స్టేషన్ కొరకు ముగ్గు పోయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వీర జవాన్ మురలీ నాయక్ కు ఘన నివాళి

ప్రజా గొంతుక న్యూస్,(మే9) సూర్యాపేట:

బంజారా ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దుల్లో సాగుతున్న భీకర పోరులో వీరమరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణలో వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణ త్యాగం మరువలేనిదని అన్నారు.దేశ సరిహద్దులో దేశ రక్షణకై ఆయన చూపిన ధైర్య సాహసాలు గర్వకారణమని కొనియాడారు.వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామన్నారు. దేశ రక్షణ కొరకు పౌరులందరూ కుల, మతాలకతీతంగా పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాకిస్తాన్ కవ్వింపు చర్యలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మోతిలాల్ నాయక్, ధారాసింగ్, సైదా నాయక్, లింగా నాయక్, మంగ్యా నాయక్,మంగ్యా నాయక్, రాములు నాయక్, శ్రవణ్ నాయక్,దశరథ నాయక్,సేవ్యా నాయక్, దస్రు నాయక్, రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, వాసు, దిలీప్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# సత్సంకల్పాలకు శ్రీకారం..విష్ణు సహస్రనామ పారాయణ మండలి ఆధ్వర్యంలో 41 రోజుల కార్యక్రమం ముగింపు

షాద్ నగర్, మే 9(ప్రజా గొంతుక)



షాద్ నగర్ కోట మైసమ్మ దేవాలయంలో 41 రోజుల పాటు కొనసాగిన విష్ణు సహస్రనామ పారాయణం కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా మండలి అధ్యక్షుడు టి. స్వరాజ్ బాబు, కార్యదర్శి నక్కల నరసింహులు, మరియు మండలి సభ్యులు పాల్గొని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు.అన్నవితరణ కార్యక్రమాన్ని జర్నలిస్ట్ కెపి చేపట్టారు. విశేషంగా, ఈ కార్యక్రమంలో, భారతదేశం - పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉగ్రవాదుల చేతిలో హతమైన ప్రజలకు, జవానులకు రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు.మండలి అధ్యక్షుడు టి. స్వరాజ్ బాబు మాట్లాడుతూ, సత్సంకల్పాలు మంచివైతే మన జీవితాన్ని ప్రశాంతంగా, సద్గుణాలను పుట్టించేవిగా మార్చుతాయని, అనుకూలంగా చేసిన చారిటబుల్ కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక, సామాజిక సేవలను ప్రోత్సహిస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ కెపి, కోట మైసమ్మ సేవా సమితి సభ్యులు, కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.కుట్టు మిషన్ విస్తరణఆర్డీసీ కాలనీలోని పేద మహిళ సుధకు, మాజీ కౌన్సిలర్ మురళీమోహన్ అప్పి చేతుల మీదుగా ఉచితంగా కుట్టు మిషన్ అందజేశారు.ఈ కార్యక్రమంలో, తదితర ప్రముఖులు, మండలి సభ్యులు, మరియు గ్రామీణ సమాజం సకాలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# పాత గుండాలపాడు లో అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ

ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య
ప్రజా గొంతుక మే 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి:భారత స్వతంత్ర స్వతంత్ర్య చరిత్రలో ఒక మహా జ్వాల శక్తి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు.మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.మండలములో పాత గుండాలపాడు గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఇల్లందు శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర ఉద్యమాలు ఒక ప్రత్యేక అధ్యాయం అని సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని మాట్లాడారు.మన దేశ సంపదను కాపాడుకోవాలని తన చదువును కూడా పక్కన పెట్టి ఆయన గిరిజన గ్రామాలలో ఆదివాసులను కూడాపెట్టుకొని బ్రిటిష్ సైన్యంపై ఎదురు నిలిచి పోరాడిన మన్యం వీరుడు అని కొనియాడారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కచేల రంగారెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దుబిక్షం మాట్లాడుతూ. అల్లూరి సీతారామరాజు 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాశులు నిరుపేదలు అమాయకులైన అనుచరులతో చాలా పరిమితి వనరులతో బ్రిటి సామ్రాజ్యమని మహాశక్తిని ఢీకొన్నాడని బ్రిటిష్ వాళ్లు దేశంలోని అన్ని వర్గాల ప్రజలను వేధించారు ముఖ్యంగా గిరిజనులను వారి హక్కులను కాలరాచారని అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం బ్రిటి సామ్రాజ్యవాదానికి ఎదురు నిలిచాడని 1922 ఆగస్టు 22న ఆరంభమైన ఈ మన్యం వీరుని విప్లవ పోరాటం 1924 మే 7 వరకు ముగిసిందని మాట్లాడారు అమరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విప్లవ పోరాటాలను అలుమరుచుకొని ఉద్యమాలలో ముందుకు పోవాలని నేడు అధికారంలోకి వచ్చిన కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ముఖ్యంగా ఆదివాసి గిరిజనుల హక్కులను కాలరాస్తున్నాయని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలలో ఏ ఒక్కటి సరిగ్గా అమలు చేయట్లేదని.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేయని యెడల ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్,అమర్లపూడి రాము జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్ పోతుగంటి లక్ష్మణ్,టీ దుర్గ,సాయి, పార్టీ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ,మండల కమిటీ సభ్యులు నకరికంటి నాగేశ్వరరావు ఎస్ వెంకటేశ్వర్లు ఎన్ సరోజినీ కే పద్మ కారం వెంకటేష్ పి నాగేశ్వరరావు వెల్కమ్ చలమన్న ఊరు గంటి శ్రీను అశ్వరావుపేట పార్టీ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు దమ్మపేట పార్టీ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు ఘూర్గంపాడు మండల కార్యదర్శి మల్సూర్ మరియు అరుణోదయ కళాకారులు గ్రామ కమిటీ కార్యదర్శులు, సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ టి పి సి పవర్ ప్లాంట్ లో మాక్ డ్రిల్..

విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొంటాం
– పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి ఇరుకుల్ల వీరేశం






అనుకోని ఘటనలు ఏమైనా జరిగినట్లయితే వాటిని సమర్ధంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం అన్ని వేళలా సన్నద్ధంగా ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఎన్టిపిసి లోని ఎన్టిపిసి పవర్ ప్లాంట్ లో భద్రత సిబ్బంది తో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అకస్మాత్తుగా ఏదైనా ప్రమాద సంఘటన జరిగితే భద్రత సిబ్బంది ఎలా స్పందించాలో ముందు నుంచే అప్రమత్తం లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అన్నారు. అనుకోని రీతిలో ప్రమాదాలు జరిగిన, అగ్ని ప్రమాదాలు వాటిల్లినా ఎలా వ్యవహరించాలి అనే అంశాలపై రక్షణ దళాలు అప్రమత్తం అయి విపత్కర పరిస్థితుల్లో రక్షణ నిమిత్తం తీసుకోవాల్సిన ముందస్తు చర్యలకు, అక్కడ ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా స్పందించవల్సిన తీరు పై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.అరవింద్ కుమార్ సీనియర్ కమాండెంట్, ఎస్ ఆంజనేయ రాజు డిప్యూటీ కమాండెంట్, ఓ వి కె శాస్త్రి– డిప్యూటీ కమాండెంట్, జై కన్వర్– అసిస్టెంట్ కమాండెంట్ ఆకేశ్వర్ సింగ్– అసిస్టెంట్ కమాండెంట్ సిఐఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందితో, ఎన్ టి పి సి,హెచ్ఆర్ మరియు భద్రతా విభాగం పాల్గొంటారు.

# రోడ్లపై వడ్లు కుప్పలు నేర్పరాదు ఎస్సై దీకొండ రమేష్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల ప్రజలకు రైతులకు పొత్కపల్లి పోలీస్ వారి హెచ్చరిక రోడ్లపై వడ్లను, మొక్కజొన్నలను ఆరబెట్టడం లేదా నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని అలాగే తీవ్రమైన గాయాలు అయ్యే అవకాశాలు ఉంటాయి కాబట్టి రైతులు గమనించాలని పేర్కొన్నారు, గుండ్లపల్లి నుంచి గుంపుల గూడెం వరకు ఓదెల నుంచి కొలనూరు వరకు గల డబల్ రోడ్డు మరియు ఇతర రహదారులపై రైతులు వడ్ల కుప్పలను పోయరాదు మరియు వడ్లను నేర్పకూడదు వడ్ల కుప్పలపై పర్దాలు పరిచి రాళ్లు పెట్టకూడదు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించరాదు ఇలా వడ్లకుప్పలను రోడ్డుపై నేర్పడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతాయి, వడ్ల కుప్పల వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతే అ వడ్ల కుప్పల యజమానులపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# జనగణన కులగనన చేయడంచాలాగొప్ప విషయం

డా. వెన్న ఈశ్వరప్ప రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు,
మహమ్మదాబాద్ మే 9 ప్రజా గొంతుక న్యూస్



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంభారతీయ జనతా పార్టీ భారతదేశంలోని జనగణనలో పల కులగనన చేపట్టడం గొప్ప నిర్ణయం అని డా. వెన్న ఈశ్వరప్ప రాష్ట్ర ప్రధాన కార్యదర్శిభారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చ తెలంగాణ రాష్ట్రం అధ్యక్షులు, అన్నారు, శుక్రవారం నాడు మహమ్మదాబాద్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, భారతదేశంలోని సబ్బండ వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే, జనగణన కులగనన ఎంతో అవసరమని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ గుర్తించడం ఎంతో ఆనందకరమైన విషయమని అన్నారు, ఈ కులగనన జరిగితే ఎస్సీ ఎస్టీ బీసీ సబ్బెండవర్గాల ప్రజలు విద్య వైద్యం పరంగా ఎంతో అభివృద్ధి చెందుతారని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వాలు కులగనన ఆధారంగా ఈ సబండ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తారని అన్నారు, భారతదేశంలోని జమ్ము కాశ్మీర్ లో గల పర్యాటకులని పాకిస్తాన్ ఉగ్రవాదులు చంపడం ఎంతో బాధాకరమైన విషయమని భారత ప్రభుత్వం ఈ ఉగ్రవాదులను వదిలిపెట్టదని అన్నారు, పాకిస్తాన్ లో ఉన్న ఉగ్రవాదులను అంతం చేయడానికి భారత ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఉగ్రవాదులను మట్టు పెడితేనే దేశాలు బాగుంటాయని అన్నారు, భారతదేశంలోని హైదరాబాద్, తమిళనాడు, గుజరాత్, బెంగళూరు,లో ఉన్న పాకిస్తాన్ ప్రజలను రోహ్యంగులను రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే గుర్తించి వారి దేశాలకు పంపాలి లేకుంటే వారు మన మధ్యనే ఉండి స్లీపర్ సేల్స్ గా తిరుగుతూ మనకు ప్రమాదం చేస్తారు అందుకే వారిని వారిదేశానికి పంపించాలని అన్నారు, భారతీయ జనతా పార్టీ మండల పదాధికారుల నియామక ప్రక్రియలో భాగంగా వికారాబాద్ జిల్లాలోని 20 మండలాలలో మండల పదాధికారుల ప్రక్రియ ప్రారంభమైంది కనుక మహమ్మదాబాద్ లో ఉన్నటువంటి 32 బూతుల నుంచి దేశం కోసం ధర్మం కోసం పనిచేసే యువకులతో మాట్లాడమని ఈరోజు ఆ ప్రక్రియను కొనసాగిస్తూ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర అధ్యక్షులకు వారి పేర్లను పంపిస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేముల పెంటయ్య గుప్త,ఓ బి సి పరిగి అసెంబ్లీ కన్వీనర్ టీ విజయ్ కుమార్, మహమ్మదాబాద్, గండీడ్ బిజెపి మండలాధ్యక్షులు,మూస నర్సింహులు విజయ్ కుమార్ రెడ్డి,గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి. నరహరి రెడ్డి ,పవన్ కుమార్, చందు, నవీన్, తదితరులు పాల్గొన్నారు

# రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో విస్తృతంగా పర్యటించిన...జిల్లా కలెక్టర్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంనిర్దిష్ట అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. రైల్వే స్టేషన్ ఎదురుగా వీధి వ్యాపారుల కోసం నిర్మిస్తున్న భవనం, పికే రామయ్య కాలనీలోని రోడ్డు నిర్మాణ పనులు, రాజీవ్ రహదారి వద్ద డ్రైనేజీ పనులు, సి.ఎస్.ఆర్ క్లబ్ వద్ద అగ్నివీర్ శిక్షణ కేంద్రం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వీధీ వ్యాపారుల కోసం నూతనంగా రైల్వే స్టేషన్ ఎదురుగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు కలెక్టర్ పరిశీలించి, స్థానికులకు ఇక్కడ అవకాశం కల్పించాలని, దీనిని పూర్తి చేసేందుకు అవసరమైన మరో 30 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ రెండు నెలల్లో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా పి.కే రామయ్య కాలనీలో నిర్మించిన రొడ్డు నిర్మాణ పనులు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో నిర్మిస్తున్న హెచ్.కే.ఆర్. డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించి, పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం సి.ఎస్.ఆర్. క్లబ్ జవహర్ నగర్ స్టేడియం పక్కన 126 మంది అభ్యర్థులకు ఉచితంగా అందిస్తున్న శిక్షణ కేంద్రం అగ్ని వీర్ యువ శక్తిని పరిశీలించి అభ్యర్థులకు నాణ్యమైన భోజనం, విద్య, మంచి శిక్షణ అందేలా చూడాలని అన్నారు.రామగుండం పురపాలక కార్యాలయంలో నగర పారిశుధ్యం, అభివృద్ధి, పన్ను వసూలు వంటి పలు అంశాల పై రివ్యూ చేశారు. ఎర్లీ బర్డ్ స్కీం కింద ఆస్తి పన్ను వసూలు రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలిచిన రామగుండం నగరపాలక సంస్థ అధికారులను కలెక్టర్ అభినందించారు.రామగుండం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి నిర్ణీత సమయంలో పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం రామగుండం హెడ్ క్వార్టర్ లోని పెద్ద చెరువు పక్కన ఉన్న 16 ఎకరాల ప్రభుత్వ భూమిని శుభ్రం చేసి మట్టితో నింపాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్.డి.ఓ.సురేష్, ఈ రామన్, తహసిల్దార్ ఈశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు..

### ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయంను సందర్శించిన..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం రెవెన్యూ సదస్సుల ద్వారా వస్తున్న భూ సమస్యల పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం ఎలిగేడు తహసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాలు మేరకు పెద్దపల్లి జిల్లాలో ఎలిగేడు మండలం పైలేట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకుని భూ భారతి చట్టం కింద భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టామని, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మే 19 వరకు ఉన్న షెడ్యూల్ ప్రకారం గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, భూ రికార్డుల సమస్యలు ఉంటే ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎలిగేడు మండలంలో ఇప్పటివరకు ప్రజల నుంచి 614 దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ద్వారా పరిష్కరించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, కోర్టు సమస్యలు, కుటుంబ వివాదాలు మినహాయించి మిగిలిన భూ సమస్యలను జూన్ 2 లోపు పరిష్కరించేలా కార్యచరణ అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ బషిరుద్దన్, తహసిల్దార్ యాక్కన్న, డిప్యూటీ తహసీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి పరామర్శ




ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బండ నాగారం గ్రామానికి చెందిన బత్తిని యాదగిరి తండ్రి పేరు భూమయ్య రోజు వారి వృత్తిలో భాగంగా తేదీ 07/05 /2025 బుధవారం రోజున సాయంత్రం 5 గంటలకు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాల్ జారి కింద పడడం జరిగింది. తోటి గీత కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి సిద్దిపేట జిల్లా లోహిత్ సాయి హాస్పిటల్ కు ఆసుపత్రికి తీసుకుపోయారు. చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన ఇంటికి వచ్చిన బత్తిని యాదగిరిని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య నాయకులు బత్తిని రవి, బత్తిని రాజలింగం, బత్తిని రాములు ,వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. పక్క బొక్కలు విరిగినయని మెడ కు తలకు నడుముకు బలమైన గాయాలు తగిలినవి అని చెప్పారు. అనంతరం బాల్నే వెంకట మల్లయ్య, మాట్లాడుతూ. రోజు రోజుకు ఎక్కడో ఒకచోట తాడి చెట్టు నుండి పడి మరణించడం అంగవైకల్యం కావడం దెబ్బలు తగలడం జరుగుతున్నది. ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచం ట్రైనింగు ఇచ్చి 4 నెలలు అవుతున్న పంపిణీ చేయడం లేదు పంపిణీ చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కాటమయ్య రక్షణ కవచం వృత్తి చేసే అందరికీ అందించి గీత కార్మికుల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతూ. అలాగే పెండింగ్ లో ఉన్న తాడి కార్పొరేషన్ నుండి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయం అందించాలని. జనగామ జిల్లా కేంద్రంలో నీరా తాటి ఈత ఉత్పత్తులు పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతి యువకులకు ఉపాధి కల్పించాలని. అలాగే జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారితోపాటు కేజీ కేస్ జిల్లా కమిటీ సభ్యులు బండపల్లి శంకరయ్య, బైరగొని వెంకటయ్య, బొమ్మన రాజయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు యాదండ్ల పరంధామ పోతుగంటి కృష్ణమూర్తి, వారి కుటుంబ సభ్యులు బత్తిని ఉమారాణి, బత్తిని రాజకుమార్ ,సతీష్ కుమార్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## డిప్లొమా కోర్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు...

ప్రజా గొంతుక పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రవేశ ప్రకటన 2025-26 సంవత్సరమునకు తెలంగాణ రాష్ట్రము నందు నూతనముగా మంజూరు కాబడిన ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజి ( ఐ హెచ్ టి ) హైదరాబాదు నందు మొదటి సంవత్సరము (2025-26) నకు (60) సీట్లకు చేనేత మరియు టెక్స్ టైల్ టెక్నాలజీ డిప్లొమా కోర్స్ లో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానించబడుచున్నవి.ఈ సంధర్భంగా 2025-26 విద్య సవంత్సరానికి గాను కొండ లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హాండ్లూమ్ టెక్నాలజి (ఐ ఐ హెచ్ టి ) హైదరాబాదు ద్వార మూడు సవంత్సరాల హాండ్లూమ్ టెక్స్ టైల్స్ టెక్నాలజీ డిప్లొమా కోర్సు కు యువత నుంచి దరఖాస్తులు కొరబడుతాయి. దీని మీద ఒక అవగాహన సదస్సు మే 16, 2025 రోజున ఉ: 11:30 గంటలకు సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ, కరీంనగర్ కార్యాలయములో ఒక అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. హైదరాబాద్ నుంచి జనరల్ మేనేజర్, టీజీస్కో ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సంధర్భంగా జిల్లాలోని చేనేత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రోగ్రాంను వియజేయవంతం చేయాలని కోరారు. దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందని, ఇతర వివరాల కోసం సహాయ సందాలకులు చేనేత మరియు జౌళి శాఖ, కరీంనగర్ కార్యాలయము, మాంకమ్మ తోట, కరీంనగర్ సంప్రదించవచ్చు (9849391548/8520079865) అని తెలిపారు.

## భారత్, పాక్ వార్ ఎఫెక్ట్



ప్రజా గొంతుక సినిమా మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటేస్ట్ మూవీ థగ్ లైఫ్. చాలా కాలం తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న కావడంతో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.నాయగన్ తర్వాత కమల్ హాసన్, మణిరత్నం నుంచి వస్తున్న మూవీ కావడంతో థగ్ లైఫ్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది మోస్ట్ అవైటెడ్ మూవీగా రాబోతుంది థగ్ లైఫ్. ఇందులో పెద్ద పెద్ద నటులు కీలకపాత్రలు పోషిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్ పై మరింత ఆసక్తిని కలిగించాయి. ఇందులో త్రిష కథానాయికగా నటిస్తుంది. ఈ మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న సమయంలో ఈ మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేసింది చిత్రయూనిట్. ఇందులో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ సైతం ప్లాన్ చేసింది.అలాగే ఇటీవలే థగ్ లైఫ్ ఆడియో రిలీజ్ ఈవెంట్ ను భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్లాన్ చేశారు మేకర్స్. కానీ ప్రస్తుతం భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో చిత్రయూనిట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 16న జరగాల్సిన థగ్ లైఫ్ ఆడియో రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించడం కరెక్ట్ కాదని భావించి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. త్వరలోనే మరో డేట్ వెల్లడిస్తామని తెలిపారు.

## కస్సుమనే అందాలతో కాకరేపుతున్న విష్ణుప్రియ





## పాక్ నటుడు పై నటి రూపాలి గంగూలీ ఫైర్

ప్రజా గొంతుక సినిమాప్రముఖ భారత టెలివిజన్ నటి రూపాలి గంగూలీ తీవ్రంగా స్పందించారు. ఫవాద్ ఖాన్ ఇన్‌స్టా స్టోరీ స్క్రీన్‌షాట్‌ను ఆమె తన ఎక్స్ ఖాతాలో పంచుతూ, 'మీరు భారతీయ సినిమాల్లో పనిచేయడం మాకే "సిగ్గుచేటు" అని రూపాలి ఘాటుగా బదులిచ్చారు. గతంలో ఫవాద్ ఖాన్ నటించిన 'ఖూబ్‌సూరత్', 'కపూర్ %ఢ% సన్స్', 'యే దిల్ హై ముష్కిల్' చిత్రాలను గుర్తు చేస్తూ రూపాలి ఆయనకు తగిన గుణపాఠం చెప్పారు. దేశం పై వ్యతిరేక వ్యాఖ్యలు చేసే వ్యక్తులు భారతీయ సినీ పరిశ్రమలో ఎలా స్థానం సంపాదించారనే అంశంపై ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.